

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

- ఊరూరా రాజ్యాంగ నిర్మాతకు నివాళులు
- హాజరైన ప్రముఖులు

- వివరాలు 3లో..



## ధాన్యం కొనుగోళ్లు వెంటనే ప్రారంభించాలి

- దళారులను నమ్మి మోసపోతున్న రైతులు
- బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్

- వివరాలు 2లో..

TELANGANA CAPITAL సంపుటి 01 | సంచిక 06

# తెలంగాణ క్యాపిటల్

నిజం.. నిజాయితీ.. నిబద్ధత

TELANGANA CAPITAL NEWS

www.telanganacapitalnews.com

కాంప్లిమెంటరీ కాపీ | కరీంనగర్, పెద్దపల్లి, సిరిసిల్ల, జగిత్యాల | సోమవారం 15 ఏప్రిల్ 2024 | పేజీలు 3



(తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్ బ్యూరో)

కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి ఎవరనే అంశంపై ఇంకా ఉత్కంఠ వీడడం లేదు. మరో నాలుగు రోజుల్లో నోటిఫికేషన్ రిలీజ్ కానుంది. కానీ.. అభ్యర్థి ఎవరనే దానిపై కాంగ్రెస్ పార్టీలో ఇంకా కొలిక్కిరావడం లేదు. దీంతో స్థానిక నేతల్లో అసహనం కనిపిస్తోంది. అటు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల అభ్యర్థులు ప్రచారంలో దూసుకు పోతుంటే.. రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీకి ఇంకా అభ్యర్థులను ప్రకటించకపోవడంపై అసంతృప్తితో ఉన్నారు. ఈ స్థానం నుంచి వెలమ సామాజిక వర్గానికి చెందిన వెలిచాల రాజేందర్ రావు పేరు ఫైనల్ అయిందని ప్రచారం వినిపిస్తున్నా.. పార్టీ నుంచి మాత్రం ఎలాంటి ప్రకటన వెలువడలేదు. నిన్న హైదరాబాద్‌లో ఆ పార్టీ ముఖ్యనేతలు భేటీ కావడంతో.. ఈ ఉత్కంఠకు తెరపడుతుందని అంతా భావించారు. కానీ.. అలాంటిదేం కనిపించలేదు. వెలిచాల రాజేందర్ రావు, ప్రవీణ్ రెడ్డిల మధ్య పోటీ కొనసాగుతూనే ఉంది.

2

# ఇంకా తేలలే..!

- కరీంనగర్ కాంగ్రెస్ అభ్యర్థిపై కొనసాగుతున్న ఉత్కంఠ
- నిన్న హైదరాబాద్‌లో పార్టీ ముఖ్యుల భేటీ
- టికెట్ ఎవరికనేది ఇంకా కొలిక్కి రాని వైనం
- ప్రచారంలో దూసుకెళ్తున్న ప్రధాన పార్టీల అభ్యర్థులు








కరీంనగర్ డీసీసీ కార్యాలయం వద్ద చేపట్టిన నిరసన దీక్షలో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

# అవినీతి వల్లే అధ్యక్ష పదవి పోలేదా..?

### నువ్వు చేసిన ఒక్క పని చూపించు.. నేను చేసిన 20 పనులు చూపిస్తా..

### బీజేపీ ఎంపీ బండి సంజయ్‌కి మంత్రి పొన్నం సవాల్

(తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్)

'బండి సంజయ్ నిన్ను అధ్యక్ష పదవి నుండి తప్పించడానికి కారణం నీవు చేసిన అవినీతి కాదా? అలా కాదని నిరూపించగలవా..? సంజయ్ నువ్వు చేసిన పని ఒక్కటి చూపించు. నేను చేసిన 20 పనులు చూపిస్తా' రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఎంపీ బండి సంజయ్‌కి సవాల్ విసిరారు. 10 ఏళ్లు బీజేపీ తెలంగాణ రాష్ట్రానికి చేసిన అన్యాయంపై, కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై మంత్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిరసన దీక్ష చేపట్టారు. ముందుగా మంత్రి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం నిర్మించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజున ఈ దీక్ష చేపట్టడం జరిగిందని తెలిపారు. తెలంగాణ ప్రయోజనాలు కాపాడటానికి బీజేపీ ఏం చేసిందో చర్చకు సిద్ధమా అని అడిగారు. శ్రీరాముడి పేరుతో ఇంటింటికీ అక్షింతలు పంచుతూ దేవుడి పేరుతో ఓట్లు అడిగి రాజకీయం చేయడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ త్యాగాల పార్టీ దేశ ఐక్యత కోసం ఎంతో మంది ప్రాణాలు అర్పించారని.. మీరేం చేశారని అన్నారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్, బీఆర్ఎస్ నాయకుడు కేటీఆర్ కాంగ్రెస్ గ్యారంటీల గురించి అడుగుతున్నారని, తాము అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు మాత్రమే అయిందని, పదేళ్లు అధికారంలో ఉండి నెరవేర్చిన హామీలను తెలపడానికే ఈ దీక్ష చేశానని చెప్పారు. బీజేపీ అధికారంలోకి వస్తే నల్లధనాన్ని బయటకు తీసుకువచ్చి 15 లక్షల రూపాయలు బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని చెప్పి మోసం చేసిందన్నారు.

2

# ఇంకా తేలలే..!

**కరీంనగర్ కాంగ్రెస్ అభ్యర్థిపై కొనసాగుతున్న ఉత్కంఠ**

**నిన్న హైదరాబాద్‌లో పార్టీ ముఖ్యుల భేటీ**

**టికెట్ ఎవరికనేది ఇంకా కొలిక్కి రాని వైనం**

**ప్రచారంలో దూసుకెళ్తున్న ప్రధాన పార్టీల అభ్యర్థులు**

**(తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్ బ్యూరో)**

కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి ఎవరనే అంశంపై ఇంకా ఉత్కంఠ వీడడం లేదు. మరో నాలుగు రోజుల్లో నోటిఫికేషన్ రిలీజ్ కానుంది. కానీ.. అభ్యర్థి ఎవరనే దానిపై కాంగ్రెస్ పార్టీలో ఇంకా కొలిక్కిరావడం లేదు. దీంతో స్థానిక నేతల్లో అసహనం కనిపిస్తోంది. అటు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల అభ్యర్థులు ప్రచారంలో దూసుకుపోతుంటే.. రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీకి ఇంకా అభ్యర్థులను ప్రకటించకపోవడంపై అసంతృప్తితో ఉన్నారు. ఈ స్థానం నుంచి వెలమ సామాజిక వర్గానికి చెందిన వెలిచాల రాజేందర్ రావు పేరు ఫైనల్ అయిందని ప్రచారం వినిపిస్తున్నా.. పార్టీ నుంచి మాత్రం ఎలాంటి ప్రకటన వెలువడలేదు. నిన్న హైదరాబాద్‌లో ఆ పార్టీ ముఖ్యనేతలు భేటీ కావడంతో.. ఈ ఉత్కంఠకు తెరపడుతుందని అంతా భావించారు. కానీ.. అలాంటిదేం కనిపించలేదు. వెలిచాల రాజేందర్ రావు, ప్రవీణ్ రెడ్డిల మధ్య పోటీ కొనసాగుతూనే ఉంది.

**నిన్నామొన్నటి వరకు ఢిల్లీలో చక్కర్లు**

గతంలో ఎప్పుడూ లేని విధంగా ఈ సారి కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి విషయంలో కాంగ్రెస్ పార్టీలో పెద్ద ఎత్తున టెన్షన్ వాతావరణం కనిపిస్తోంది. ఇక్కడి నుంచి పోటీ చేసిన పొన్నం ప్రభాకర్ ఈ సారి అసెంబ్లీకి పోటీ చేయడం.. ఆ వెంటనే మంత్రి కావడంతో ఇక్కడ అభ్యర్థి కరువయ్యారు. దాంతో అభ్యర్థి ఎంపిక అధిష్టానానికి కత్తిమీద సాములా తయారైంది. అయితే.. ఆశావహులంతా నిన్నామొన్నటి వరకు ఢిల్లీ చుట్టూ చక్కర్లు కొట్టారు. టికెట్ కోసం పార్టీ పెద్దల చుట్టూ ప్రదక్షిణలు చేశారు. తమకు పార్టీ టికెట్ ఇస్తే కలిసివచ్చే అంశాలను.. తమ పాజిటివిటీలను అధిష్టానం పెద్దలకు వివరించారు. తమకే టికెట్ కేటాయించాలంటూ విజ్ఞప్తి చేస్తున్నారు.

**ప్రచారంలో దూసుకెళ్తున్న ప్రధాన పార్టీలు**

బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన అభ్యర్థులు ఇప్పటికే ఫైనల్ కావడంతో వారంతా ప్రచారంలో దూసుకెళ్తున్నారు. సందర్భం దొరికినప్పుడల్లా ప్రజలను కలుస్తూ.. వారి సమస్యలను తెలుసుకుంటున్నారు. కరీంనగర్‌కు వచ్చేసరికి బీజేపీ తరఫున అభ్యర్థిగా ప్రకటించకముందే సంజయ్ తన ప్రచారం షురూ చేశారు. ప్రజాహిత యాత్ర పేరిట పార్లమెంట్ నియోజకవర్గం మొత్తం పాదయాత్ర చేశారు. తాను ఎంపీగా ఉన్న సమయంలో తాను తీసుకొచ్చిన నిధులు.. బీజేపీ అమలు చేసిన పథకాలను ప్రజలకు వివరించారు. ఇక అభ్యర్థిగా ప్రకటించడంతో తన ప్రచారాన్ని మరింత ముమ్మరం చేశారు. ఇక బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్ సైతం ప్రజల్లోనే ఉండిపోతున్నారు. ప్రజల సమస్యలను తెలుసుకుంటూ.. ఎప్పటికప్పుడు ప్రభుత్వంపై ఫైర్ అవుతూనే ఉన్నారు. రైతులను కలుస్తూ వారి కష్టాలను తెలుసుకుంటున్నారు. కాంగ్రెస్ అభ్యర్థిని ప్రకటిస్తే తమ ప్రచారాన్ని ప్రారంభించేందుకు కాంగ్రెస్ పార్టీ లీడర్లు రెడీ అవుతున్నారు.

# అవినీతి వల్లే అధ్యక్ష పదవి పోలేదా..?

**(తెలంగాణ క్యాపిటల్, కరీంనగర్)**

'బండి సంజయ్ నిన్ను అధ్యక్ష పదవి నుండి తప్పించడానికి కారణం నీవు చేసిన అవినీతి కాదా? అలా కాదని నిరూపించగలవా..? సంజయ్ నువ్వు చేసిన పని ఒక్కటి చూపించు. నేను చేసిన 20 పనులు చూపిస్తా' రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఎంపీ బండి సంజయ్‌కి సవాల్ విసిరారు. 10 ఏళ్లు బీజేపీ తెలంగాణ రాష్ట్రానికి చేసిన అన్యాయంపై, కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై మంత్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిరసన దీక్ష చేపట్టారు. ముందుగా మంత్రి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం నిర్మించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజున ఈ దీక్ష చేపట్టడం జరిగిందని తెలిపారు. తెలంగాణ ప్రయోజనాలు కాపాడటానికి బీజేపీ ఏం చేసిందో చర్చకు సిద్ధమా అని అడిగారు. శ్రీరాముడి పేరుతో ఇంటింటికీ అక్షింతలు పంచుతూ దేవుడి పేరుతో ఓట్లు అడిగి రాజకీయం చేయడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ త్యాగాల పార్టీ దేశ ఐక్యత కోసం ఎంతో మంది ప్రాణాలు అర్పించారని.. మీరేం చేశారని అన్నారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్, బీఆర్ఎస్ నాయకుడు కేటీఆర్ కాంగ్రెస్ గ్యారంటీల గురించి అడుగుతున్నారని, తాము అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు మాత్రమే అయిందని, పదేళ్లు అధికారంలో ఉండి నెరవేర్చిన హామీలను తెలపడానికే ఈ దీక్ష చేశానని చెప్పారు. బీజేపీ అధికారంలోకి వస్తే నల్లధనాన్ని బయటకు తీసుకువచ్చి 15 లక్షల రూపాయలు బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని చెప్పి మోసం చేసిందన్నారు. దేశంలో రైతులకు పెన్షన్ ఇస్తామన్నారని, ఢిల్లీ సరిహద్దుల్లో రైతులు దీక్ష చేస్తే 1000 మంది చనిపోతే స్పందించని వారు ఈ రోజు ఏ ముఖం పెట్టుకొని రైతుల గురించి మాట్లాడుతున్నారని ప్రశ్నించారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇచ్చారా అని అడిగారు. కాంగ్రెస్ పార్టీ పంచవర్ష ప్రణాళికల ద్వారా పరిశ్రమలు తీసుకువస్తే ఈ రోజు అదానీ, అంబానీలకు ధారాదత్తం చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణ అమరవీరుల గురించి పార్లమెంటులో మోడీ అవమానకరంగా మాట్లాడుతుంటే.. పార్లమెంటులో ఉన్న సంజయ్ ఎందుకు నోరు మెదపలేదని అడిగారు. బీజేపీ హయాంలో తెలంగాణ విభజన హామీలు అమలు కాలేదన్నారు. వస్త్ర పరిశ్రమపై 12 శాతం జీఎస్టీ వేసిన ప్రభుత్వం బీజేపీనేనని అన్నారు. ఎస్ఐడిపి కింద అనేక రాష్ట్రాలకు నిధులు వస్తే స్థానిక పార్లమెంటు సభ్యుడు మాత్రం ఒక్క రూపాయి కూడా తీసుకురాలేదని ఆరోపించారు. 'నా తల్లి గురించి మాట్లాడిన బండి సంజయ్ ఆయన సమాధి ఆయనే కట్టుకుండు' అని విమర్శించారు. తాను పార్లమెంటు సభ్యుడిగా ఉన్న సమయంలో పాస్‌పోర్టు కార్యాలయం, తిరుపతికి రైలు, ఎఫ్ఎం రేడియో స్టేషన్, కేంద్రీయ విద్యాలయం, మోడల్ స్కూల్ తీసుకొచ్చినట్లు వెల్లడించారు. సంజయ్ హిందూ అని చెప్పుకుంటాడని.. కానీ ముక్కచుక్క లేనిదే ఆయనకు రోజు గడవదని సంచలన వ్యాఖ్యలు చేశారు. దేశంలోనే అన్ని దేవాలయాలకు నిధులు ఇస్తే ఉమ్మడి జిల్లాలోని వేములవాడ, కొండగట్టు, ధర్మపురి, కాళేశ్వరం దేవాలయాలకు ఎందుకు నిధులు తీసుకురాలేదని ప్రశ్నించారు. ఈ నిరసన దీక్షలో ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, ఆది శ్రీనివాస్, మేడిపల్లి సత్యం, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, కోడూరు సత్యనారాయణ గౌడ్, జిల్లా ఇన్చార్జి నరసింహారెడ్డి, పురుమల్ల శ్రీనివాస్, కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ఒడితెల ప్రణవ్, వైద్యుల అంజన్ కుమార్, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, ఎండి తాజ్, కొరివి అరుణ్ కుమార్, పులి ఆంజనేయులు గౌడ్, కర్ర సత్య ప్రసన్న రెడ్డి, పడాల రాహుల్, మునిగంటి అనిల్ నాయక్, లింగంపల్లి బాబు, ఆకారపు భాస్కర్ రెడ్డి, సంగీతం శ్రీనివాస్, ఎం.రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



## కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్

**తెలంగాణ క్యాపిటల్, బెజ్జంకి:** మండల కేంద్రమైన బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీలో ఐకెపి ద్వారా నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సిద్దిపేట జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పలువురు రైతులతో, హమాలీలతో మాట్లాడారు. రైతులకు వసతులు సరిగా లేవని, తక్షణమే కల్పించాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు విషయంలో నిర్లక్ష్యం వహించరాదని హెచ్చరించారు. కలెక్టర్ వెంట సిద్దిపేట జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి జయదేవ్ ఆర్య, మార్కెటింగ్ డిపిఎం కరుణాకర్, సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ రాజిరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి వెంకటయ్య, సూపర్‌వైజర్ గంగారం, ఐకెపి సిసి సారయ్య, వివోఏలు, కమిటీ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## గాగిల్లాపూర్‌లో పోచమ్మ బోనాలు

**తెలంగాణ క్యాపిటల్, బెజ్జంకి:** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గాగిల్లాపూర్ గ్రామంలో ఆదివారం రెడ్డి సంఘం, ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు బాగా పండాలని ఊరంతా బాగుండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షులు చింతలపల్లి కొండల్ రెడ్డి, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బొమ్మరవేణి మల్లయ్య, భూమయ్య, సంపత్, శ్రీనివాస్, బరిగల రాములు తదితరులు పాల్గొన్నారు.



## కొనుగోళ్లు వెంటనే ప్రారంభించాలి

**తెలంగాణ క్యాపిటల్, గంగాధర:** కరీంనగర్ పార్లమెంటు బీఆర్ఎస్ పార్టీ ఎంపి అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ గంగాధర మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. రైతుల సమస్యలు అడిగి తెలుసుకోగా.. వారు వినోద్ కుమార్, మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, మాజీ జడ్పీ చైర్మన్ తుల ఉమ ముందు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ వరికోతలు ప్రారంభమై ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోకి చేరిన కూడా ప్రభుత్వం ఇప్పటి వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడంలో నిర్లక్ష్యం చేస్తోందని అన్నారు. గ్రామాల్లో రైతులు వరిధాన్యం తీసుకొచ్చి కొనుగోలు కేంద్రాల్లో కుప్పలు పోసినప్పటికీ ఎప్పుడు కొంటారో తెలియక దళారులకు రూ.1800 ధరకు అమ్ముకుని రైతులు నష్టపోతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వానికి రైతుల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేదని రైతులపై ప్రభుత్వానికి ప్రేమ ఉంటే ఇప్పటి వరకు ధాన్యం తరలించడానికి ఎందుకు మిల్లులు అలాట్ మెంట్ చేయలేదని అన్నారు. ప్రభుత్వం ఇప్పుడు కొనుగోళ్లు ఆలస్యం చేస్తే రైతులు విధిలేని పరిస్థితులల్లో దళారులకు అమ్ముకుని నష్టపోతారని వెంటనే కొనుగోలు కేంద్రాలన ప్రారంబించాలని డిమాండ్ చేశారు.

GENERAL NEWS





# అంబేద్కర్ జయంతి వేడుకలు

(తెలంగాణ క్యాపిటల్, నెట్‌వర్క్)

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అంబేద్కర్ జయంతి వేడుకులను ఘనంగా నిర్వహించారు. ఇల్లంతకుంట మండలంలోని ఇల్లంతకుంట, పోత్తూరు, జంగారెడ్డి పల్లె, వంతడుపుల, ముస్కాన్ పేట, దాచారం, తిప్పాపురం తదితర గ్రామాలలో రాజకీయాలకు అతీతంగా ఐకమత్యంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అన్ని పార్టీల రాజకీయ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల అంబేద్కర్ సంఘాల అధ్యక్షుడు టి.భూమయ్య మాట్లాడుతూ.. దేశం గర్వించదగ్గ మేధావుల్లో అగ్రగన్యుడు అంబేద్కర్ అని, బహుముఖ ప్రజ్ఞాశాలి, న్యాయ, సామాజిక, రాజకీయ, ఆర్థిక, ఆధ్యాత్మిక నిపుణుడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘాల ఆర్గనైజింగ్ సెక్రటరీ సావన పెల్లి రాకేష్, ఇల్లంతకుంట ఎంపీటీసీ ఒగ్గు నరసయ్య యాదవ్, మానకొండూరు నియోజకవర్గం కాంగ్రెస్ అధికార ప్రతినిధి పసుల వెంకటి, మండల బిజెపి అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్ రెడ్డి, మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండి జమాల్, పెద్ద లింగాపురం ఎంపీటీసీ కరివేద స్వప్న కరుణాకర్ రెడ్డి, తిప్పారపు శ్రవణ్, కనకయ్య ,సురేష్, ఇల్లంతకుంట ఏఎంసీ మాజీ చైర్మన్ మామిడి సంజీవ్, ఎస్సీ సెల్ బిజెపి జిల్లా కార్యదర్శి మామిడి హరీష్, రాష్ట్ర బిజెపి నాయకులు మేకల మల్లేశం, కమ్యూనిస్టు నాయకుడు గన్నారం నరసయ్య తదితరులు పాల్గొన్నారు. ఫొత్తూరు గ్రామంలో జడ్పిటిసి సిద్ధం వేణు, ఎంపీటీసీ పట్నం శ్రీను, బీఆర్ఎస్ నాయకులు గుంటి మధు, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, దయ్యాల చంద్రమౌళి తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

**బెజ్జంకిలో..**

భారత రాజ్యాంగ నిర్మాత, పీడిత వర్గాల విముక్తి కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు మండల కేంద్రమైన బెజ్జంకిలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. బేగంపేట, వడ్లూర్, కల్లెపల్లి, దాచారం గ్రామాలలోని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండల కేంద్రమైన బెజ్జంకిలో అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర ఆహార భద్రత మండలి సభ్యులు ఓరుగంటి ఆనంద్ పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో బెజ్జంకి జడ్పిటిసి కనగండ్ల కవిత తిరుపతి, ఎంపీపీ లింగాల నిర్మల లక్ష్మణ్, ఎంపీటీసీ గుబిరే శారద మల్లేశం, దేవనపల్లి మంజుల శ్రీనివాస్, రామంచ రవీందర్, బోనగిరి మహేందర్, శ్రీనివాస్ అయిలని శ్రీనివాస్ రెడ్డి, బాలనర్సు, పాకాల మహిపాల్ రెడ్డి, ఏల శేఖర్ బాబు, డివి రావు, మానాల రవి, మెట్ట నాగరాజు, సంగెం మధు, తిప్పారాపు శ్రీనివాస్, పలువురు అంబేద్కర్ సంఘ నాయకులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు. గాగిల్లాపూర్ గ్రామంలో తాజా మాజీ సర్పంచ్ అన్నాడు సత్యనారాయణ రెడ్డి తన సొంత ఖర్చులతో అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్ఠించగా.. ఆదివారం ఆవిష్కరించారు. ఎంపీటీసీ కొమ్మిరె మల్లేశం గౌడ్, మాజీ సర్పంచ్ మాసం శ్రీనివాస్, సొల్లు బాలయ్య, ఎర్ర రవీందర్, తడకపల్లి శంకర్, కల్లేపల్లి తిరుపతి, చిట్టెల సంపత్, మేడి శ్రీనివాస్ గ్రామస్తులు పాల్గొన్నారు.

**గంగాధరలో..**

అంబేద్కర్ జయంతి సందర్భంగా గంగాధర మండలం మదుర నగర్ చౌరస్తాలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకున్నారు. పార్టీలను పక్కన పెట్టి ఇద్దరు కలిసి అంబేద్కర్ జయంతి నిర్వహించి ఆప్యాయంగా పలకరించుకున్న తీరు అందరినీ ఆశ్చర్యపరిచింది.

**వినోద్ కుమార్ నివాళి**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కరీంనగర్ కోర్టు చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మేయర్ సునీల్ రావు, జడ్పీ చైర్మన్ కనుమల్ల విజయ, మాజీ జడ్పీ చైర్మన్ తుల ఉమ గార్లతో కలిసి కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ గారు పూలమాల వేసి నివాళులర్పించారు.

**జిల్లా కలెక్టర్.. అధికారులు..**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకొని కరీంనగర్‌లోని కోర్టు చౌరస్తా వద్ద ఉన్న ఆ మహనీయుడి విగ్రహానికి ఆదివారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ బడుగు, బలహీన వర్గాల ప్రజల హక్కుల కోసం పోరాడి ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారని జిల్లా కలెక్టర్ కొనియాడారు. ఆ మహనీయుడు దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ పవన్ కుమార్, ఆర్డీవో కే మహేశ్వర్, సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ నతానియల్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నాగార్జున, డీఆర్డీఓ శ్రీధర్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, కరీంనగర్ అర్బన్, కరీంనగర్ రూరల్ కొత్తపల్లి తహసీల్దార్లు ఎం రమేశ్, నవీన్ కుమార్, రాజేశ్, టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దారం శ్రీనివాస్ రెడ్డి, సంగెం లక్ష్మణరావు, వివిధ శాఖల అధికారులు, దళిత సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

**ఎస్సీ హాస్టల్‌లో..**

సుభాష్ నగర్‌లోని ఎస్సీ కళాశాల విద్యార్థినుల హాస్టల్‌లో ఇంపాక్ట్ డైరెక్టర్ కుతాడి తిరుపతి విద్యార్థులకు అంబేద్కర్ జయంతి సందర్భంగా మోటివేషనల్ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ అంబేద్కర్ సమాజంలోని అంటరానితనాన్ని నిర్మూలించడానికి రాజ్యాంగంలో హక్కులు కల్పించారని అన్నారు.









